నగరనిజం

30,Friday,October,2026

మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండండి

- పెద్ద షాపూర్ సీఐ సురేందర్ రెడ్డి-

- **జూకల్ గ్రామంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవం**
- **సీఐ సురేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన గులాబీ నేత రాళ్ల బండి ప్రసాద్ గౌడ్**
- **యువతకు దిశా నిర్దేశం చేసిన సీఐ సురేందర్ రెడ్డి**

రాజేంద్రనగర్, అక్టోబర్ 29 (నగరనిజం ప్రతినిధి) యువత మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పెద్ద షాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. సురేందర్ రెడ్డి హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూనే ప్రతి ఒక్కరూ నేరాల నియంత్రణ కోసం పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామంలో పోలీసులు నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమానికి సీఐ సురేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఐ సురేందర్ రెడ్డి.... పోలీసు అమరవీరుల త్యాగాలను యువత మర్చిపోరాదు అన్నారు. నేరాల నియంత్రణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తుంటారని, అందువల్ల నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రధానంగా నేటి సమాజంలో యువత చెడు అలవాట్లతో జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సీఐ సురేందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. మరోవైపు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు నిరంతరం కృషి చేస్తుంటారని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని సీఐ సురేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఎక్కడైనా సరే సంఘ వ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లుగా తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

- **సీఐ సురేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన రాళ్ల బండి ప్రసాద్ గౌడ్**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకొని జూకల్ గ్రామంలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమా ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ సురేందర్ రెడ్డి తో పాటు ఇతర పోలీసు అధికారులను బీఆర్ఎస్ పార్టీ యువ నేత, స్థానిక సర్పంచ్ తనయుడు రాళ్ల బండి ప్రసాద్ గౌడ్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. శాంతి భద్రతల పరిరక్షణకు విషయంలో పోలీసులకు సంపూర్ణ సహకార అందిస్తామని ప్రసాద్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బందికి ఆయన ఘనంగా నివాళి అర్పించారు.